గుంతలమయంగా రోడ్డు

• అస్తవ్యస్తంగా మీర్‌పేట ప్రధాన రహదారి • పట్టించుకోని అధికారులు • ఇబ్బందుల్లో ప్రయాణికులు

గుంతల మయంగా మారిన మీర్‌పేట ప్రధాన రహదారి

బడంగ్‌పేట, మార్చి15: మీర్‌పేట ప్రధాన రహదారిపై రోడ్లు గుంతల మయంగా మారాయి. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మీర్‌పేట పోలీస్ స్టేషన్ ఎదుట డ్రైనేజీ పొంగి పొర్లుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం ఉన్నతాధికారులు ఈ రోడ్డు పై పయనిస్తున్నారు. అయినా అధికారులలో చలనం లేకుండా పోయింది. రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు పట్టించు కోవడం లేదని కార్పొరేటర్ భిక్షపతి చారి ఫిర్యాదు చేశారు. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పలుమార్లు ఫిర్యాదులు చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరో పిస్తున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి 18న ఇంటర్వ్యూలు

ఎల్బీనగర్, మార్చి 15: చైతన్యపురి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా గురుకుల పీజీ కళాశాలలో స్టాటిస్టిక్స్ బోధించుటకు మహిళా అతిథి అధ్యాపకుల ఎంపిక కోసం మార్చి 18న నిర్వహించే డెమో, ఇంటర్వ్యూలకు అర్హులైన వారు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. పీజీ ఉత్తీర్ణత ఉండి, బోధన అనుభవం నెట్ / నెట్ అర్హతలు కల్గిన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు జతల జిరాక్స్ కాపీలతో సోమవారం ఉదయం 9 గంటలకు చైతన్యపురిలోని కళాశాలలో హాజరుకావాలని ఆమె కోరారు. వివరాలకు ఫోన్ నంబర్ 9948470727,7842640095లలో సంప్రదించాలని కోరారు.

అన్ని వర్గాలకు సముచిత న్యాయం

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఎస్.కె.మహ్మద్

ఆర్కేపురం, మార్చి 15 : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన నడుస్తుందని మైనార్టీ నాయకుడు ఎస్.కె.మహ్మద్ అన్నారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్.కె.మహ్మద్ తన అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎస్.కె.మహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్‌రెడ్డి దశలవారీగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి సుధీర్‌రెడ్డి, ఎండీ. హైమద్, ఎండీ.రఫిక్‌బాబా ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

మలక్‌పేట, మార్చి 15: సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించరాదని, నాణ్యతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. మూసారాంబాగ్‌లోని రామాలయం నుంచి అరోరా కళాశాల వరకు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో జాప్యం లేకుండా త్వరగా రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి బస్తీవాసులకు వినియోగంలోకి తేవాలని సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ఎక్కువ కాలం మన్నిక వచ్చే సీసీ రోడ్ల నిర్మాణాన్నే చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. రోడ్ల నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతుందని, నాణ్యతకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. రహదారులపై మట్టి పేరుకుపోకుండా వాల్ టు వాల్ రోడ్లను నిర్మిస్తున్నామని, ఫలితంగా రోడ్లు అందంగాను, నాణ్యతగాను ఉంటాయన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లో 80 శాతం కాలనీల్లో ఇప్పటికే రోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. బస్తీవాసులు సురేందర్, భాను, హరీశ్, సూరి, సాయికిరణ్, భిక్షపతి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

ఆర్కేపురం, మార్చి 15 : కవిత అరెస్ట్ అప్రజా స్వామికం అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే కవిత పేరును చేర్చి వేధింపులకు గురి చేస్తుందన్నారు. సోదాలు చేస్తామని చెప్పి అరెస్ట్ చేయడం దారుణ మన్నారు. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో అరెస్ట్ చేయకూడదని ఉన్న కేంద్రం ఒత్తిడితోనే అరెస్ట్ పర్వానికి తెరలేపారని పేర్కొన్నారు. అరెస్టుతో బీజేపీ రాష్ట్రంలో రెండు, మూడు ఎంపీ సీట్లు సాధిస్తామనే ఉద్దేశంతో ఈ చర్యకు పూనుకుందన్నారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

దశల వారీగా అభివృద్ధి పనులు

మన్సూరాబాద్, మార్చి 15: శివారు కాలనీల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్ కాలనీలో రూ. 40 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు పనులు, గ్రీన్‌సిటీ కాలనీలో రూ. 10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న యూజీడీ, శ్రీదుర్గాకాలనీలో రూ. 21.30 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధిపనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు కృష్ణగుప్త, భాస్కర్, రఘునాథ్‌రెడ్డి, కొప్పుల శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, చింతల యాదగిరి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మల్లాపూర్, మార్చి 15 : మీర్‌పేట్ డివిజన్ పరిధిలో ఎన్టీఆర్‌నగర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. బస్తీలో బాల వికాస్ అనే సంస్థ వారు గతంలో వాటర్ ప్లాంట్ నిర్మించారు. ప్రస్తుతం అట్టి ప్లాంట్ నిరుపయోగంగా ఉండటం వలన స్థలాన్ని కొంత మంది కబ్జా చేయడానికి పూనుకున్నారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అట్టి స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వారు వివరించారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

తెలుగు జాతీయ సదస్సు ప్రారంభం

సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

హయత్‌నగర్, మార్చి 15 : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'తెలంగాణ అస్తిత్వ పోరాట సాహిత్యం సమాలోచన' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ప్రసంగిస్తూ ప్రాచీన కాలంలోనే అనేక తెలుగు సాహిత్య ప్రక్రియలు తెలంగాణలోనే ప్రారంభమయ్యాయని, అనంతర కాలంలోనే తెలుగు ప్రాంతాలన్నింటికీ విస్తరించాయని వివరించారు. దాదాపు 25 తెలుగు సాహిత్య ప్రక్రియలపై వెల్లడించారు. నిజాం ఏలుబడిలో జరిగిన పోరాటాల సమయంలో వచ్చిన సాహిత్యం గురించి రైతాంగ పోరాట కాలం నాటి సాహిత్యాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్న ప్రభ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశానికి కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, యాదగిరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు ఆచార్య సాగి కమలాకరశర్మ, తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య కె.లావణ్య, సేవారత్న నక్క శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల సదస్సు కన్వీనర్ డాక్టర్ సురేశ్, సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని, డాక్టర్ గంజి శశిధర్, సరస్వతి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వివిధ కళాశాలల నుంచి పత్రసమర్పణ చేయడానికి వచ్చిన అధ్యాపకులు, సాహిత్య అభిమానులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

అభివాదం చేస్తున్న దిల్‌సుఖ్‌నగర్ మున్నురుకాపు సంఘం ప్రతినిధులు

ఎల్బీనగర్ , మార్చి 15 : మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని దిల్‌సుఖ్‌నగర్ మున్నురుకాపు సంఘం సలహాదారులు, పీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మున్నురుకాపు సంఘం అధ్యక్షుడు అనంతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు సమావేశం నిర్వహించి మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో 17 శాతం ఉన్న మున్నూరుకాపుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్పొరేషన్ ద్వారా మున్నురుకాపు రైతులకు, మహిళలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. సంఘం ప్రతినిధులు రాజుతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు

మాదన్నపేట, మార్చి 15: కుర్మగూడ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను జీహెచ్ ఎంసీ అధికారులు చేపట్టారు.సంవత్సర క్రితం రోడ్డు మంజూరైన బడ్జెట్ లేని కారణంగా పనులు జరగలేదు.స్థానికులు,నాయకులు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో నూతన రోడ్లకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కుర్మగూడలో నూతన సీసీ రొడ్డు పనులు చేపట్టామని పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేస్తామని ఏఈ అన్సారీ తెలిపారు.

రేపు మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం

మాదన్నపేట, మార్చి 15: శ్రీ బాల భ్రమరాంభిక గొల్లకేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సం ఆదివారం మాదన్నపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు తంగెళ్ల సుధీర్ తెలిపారు. 12 సంవత్సరాలుగా కల్యాణం క్రమం తప్పకుండా వైభవంగా నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. కల్యాణం అనంతరం నర్రి మాధవి, నవీన్‌కు మార్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం తదితర కార్యక్రమాలు ఉంటాయని ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందాలని కోరారు.

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

ఆర్కేపురం, మార్చి 15 : పద్మశాలి సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు పున్న గణేశ్ నేత అన్నారు. శుక్రవారం ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవని, పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలువల ఉన్నవారేనని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వాలను కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 20లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పనిచేస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఈరపత్రి కుమార్‌కు పద్మశాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

బడంగ్‌పేట,మార్చి15: సరూర్‌నగర్ మండల పరిధిలో ఉన్న సుభాష్ చంద్రానగర్ లోని అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. మార్చి 9 నుంచి 23 వరకు 15రోజుల పాటు పోషణ్ పక్వాడా కార్యక్రమాలలు కొనసాగుతాయని అంగన్ వాడీ టీచర్ యశోద తెలిపారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలలో రక్తహీనత రాకుండా ఉండటానికి పోషకా హారం గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల ఎదుగుదలకు కూరగాయాలు, ఆకుకూరలు , గుడ్లు, పాలు, పండ్లు, ఐరన్ వంటి పోషకాలు అందే విధంగా చూడాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అంగన్ వాడీ కేంద్రంలో ఇస్తున్న పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలన్నారు. బాలామృతం పిల్లలకు తప్పకుండా ఇవ్వాలన్నారు. పోషకాలు సమానంగా అందే విధంగా చూసినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ రమేశ్, ఉపాధ్యాయులు లక్ష్మి శిరీష, మణి, ఏఎల్ఎస్ కమిటీ మెంబర్స్, గర్భిణులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి

ఎల్బీనగర్ , మార్చి 15 : గడ్డిఅన్నారం డివిజన్‌ను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ శ్రీకృష్ణానగర్ శ్మశాన వాటిక డంపింగ్ వద్ద పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేం మాట్లాడుతూ పారిశుధ్య సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్మశాన వాటిక వద్ద చెత్తను వేయడం పలుకాలనీల వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. చెత్తను తొలగించే విషయంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంకీ ప్రాజెక్ట్ అధికారి సత్య, కృష్ణ,ఖాన్, భరత్, జోత్స్న, జవాన్ యాదయ్య, యాకయ్య, సంజీవరెడ్డి, పండు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

ఎల్బీనగర్ , మార్చి 15 : పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. గురువారం కొత్తపేట తెలంగాణ పార్కు వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ పవన్‌కుమార్ పరీక్షలు చేయించుకునాన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఫౌండేషన్ ప్రతినిధు లు శివ నేత, శంకర్, నాగేశ్వర్‌రావు కాలనీ అధ్యక్షుడు రామ్‌నాథ్‌రెడ్డి, ఎస్ఆర్ఎల్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్, విజయ్‌భాస్కర్, రాకేష్ యాదవ్, ఈశ్వర్, సంగ్రామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసానికి మద్దతు ఇవ్వలేదని ధర్నా

బడంగ్‌పేట, మార్చి15: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ పై పెట్టిన అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్ నవీన్ గౌడ్ మద్దతు ఇవ్వలేదన్న ఉద్దేశంతో గురువారం కార్పొరేటర్ లీలా రవినాయక్ ఆమె అనుచరగణంతో వచ్చి నవీన్ గౌడ్ ఇంటి ఎదుట ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న మీర్‌పేట సీఐ కాశీవిశ్వనాథ్ ధర్నా చేస్తున్న లీలా రవినాయక్‌కు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. లీలా రవినాయక్ వారి మనుషులు పోలీస్ స్టేషన్‌కు రాగానే బీఆర్ఎస్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇరు వర్గాలకు పోలీసులు నచ్చ జెప్పి సమస్యను సద్దుమనిగే విధంగా ప్రయ త్నం చేశారు. అవిశ్వాసానికి మద్దతు ఇస్తామని తమ దగ్గర డబ్బులు తీసుకొని మోసం చేశాడని కార్పొరేటర్ లీలా రవినాయక్ అనగా కార్పొరేటర్ నవీన్ గౌడ్ మాత్రం బలవంతంగా డబ్బులు టేబుల్ పై పెట్టి వెళ్లిపోయారన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client intends to purchase the Residential House Bearing No : 4-1, Admeasuring Area 493.00 Sq.yds or 412.14 Sq. Mtrs, with Plinth area of 100.00 Sq. Feets, Covered by R.C.C. Sheets, in Survey No.7, Situated at, VENKANNAGUDA REVENUE VILLAGE, under Habeebullaguda Grampanchayath, Maheshwaram Mandal, R.R.District., Telangana State., and bounded by: NORTH : NEIGHBOURS LAND., SOUTH : VENKANNAGUDA VILLAGE ROAD., EAST : NEIGHBOURS LAND.,WEST : NEIGHBOURS LAND.. Above said property belonging to SMT. K. JYOTHI, W/o. SRI. KATHULA PADMA RAO NAVEEN CHANDRA. Having purchased the same through Registered Sale deed,Vide Document No.9237/2023. Dated:09-06-2023.

If any Person or Persons has/have any objections regarding the said transaction may contact the undersigned within 7 days from the date of publication of this notice with relevant Original documents failing which my client shall Proceed further execution of sale deed in my client favour and thereafter no claim shall be entertained.

Sd/- **(K.V.VISWANADHA RAJU),** Advocate
H.No.12-02-417/77, Flat No.201,
Sri Vaarija Enclave, Sharada nagar colony, Gudimalkapur, Mehdipatnam, Hyderabad-500006. **Cell : 9848157167**

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

కందుకూరు. మార్చి 15 : వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సరిత కోరారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, సీసీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించడానికి కార్యదర్శులు కృషి చేయాలని కోరారు. నీటి ఎద్దడి రాకుండా కృషి చేయాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటింటికీ అందే విధంగా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున బాధ్యతగా పని చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. పని చేసే చోట వసతులను కల్పించాలని తెలిపారు. ఇంటి పన్నులను వసూలు చేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ విషయాన్ని అవగాహన కల్పించాలని తహసీల్దారు గోపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు గోపాల్, ఏపీవో రవీందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో సరిత

PUBLIC NOTICE

The Public in General are hereby notified that my client Sri Neerati Mahesh S/o Late N. Kishtaih, R/o. Narkuda Village, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana,. Who is enter Agreement of Sale with Law owner Gudidevuni Pavan Kumar, for the land Agriculture land Admeasuring Ac. 00-20 Gts, in Survey 203/1/1/1, Situated at Jalpally Village, Balapur Mandal, Ranga Reddy District, Telangana, That the boundaries of the above said land East; Part of the land of Vendor, West; Part of the land of Vendor, North; Land of Neighbors, South; 30 Feet Road. That my client is ready to register the above said Agricultural land in his favor, in that hear by announce to through this public notice, no body enter any agreement with regard to the above land and also anybody having any interest or any rights in the above said land come forward with the Related documents within 15 days, otherwise any rights in the said land will be forfeited by not interested. If any person or persons having any transaction of the above said Agriculture Land, from the date of publication of this notice and also from the date of Agreement of Sale dated 28-6-2023, the said documents not binding on my client and also not valid transaction and further it will be not entertained.

Sd/- **K. GOVARDHAN REDDY**
Advocate
Office: 0 22-45/ 1, Rallaguda, Shamshabad, R.R.Dist - 501218.
Mobile: 9866378143